# నవభూమి

## జిల్లా అనుబంధం

24 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in






## మనువాద బిజెపి విధానాలను
# తిప్పి కొట్టండి

- దళితులంతా ఐక్యం కావాలి
- దళితులపై వివక్ష ఇంకెన్నాళ్లు?
- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ

**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 23:** దళితులపై ఇంకెన్నాళ్లు వివక్ష కొనసాగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ అన్నారు. మండలంలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో కెవిపిఎస్ పాలేరు డివిజన్ సదస్సు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని నాయుడుపేట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ప్రారంభించారు. నాయుడుపేట చౌరస్తా నుంచి రాంలీలా ఫంక్షన్ హాల్





వరకు భారీ జన సందోహంతో కెవిపిఎస్ జిందాబాద్ అంటూ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. అనంతరం రామ్ లీలా ఫంక్షన్ హాల్లో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాలతో ఏర్పడిన సంఘం కెవిపిఎస్ అని తెలిపారు. కెవిపిఎస్ రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, అంటరానితనంపై అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత కెవిపిఎస్ కు ఉందన్నారు. ఆలయ ప్రవేశాలు, రెండు గ్లాసుల విధానం, గ్రామాల్లో కులం పేరుతో వివక్ష ఇలా అనేక ఘటనలపై కెవిపిఎస్ ఎప్పటికప్పుడు అగ్రకుల అధిపత్యాన్ని చీల్చి చెండాడుతూ దళితులకు అండగా ఉందన్నారు. స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితవాడలు అత్యంత దుర్భరంగా పరిస్థితిలో ఉన్నాయని ఎస్సీ జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో 20వేల కోట్ల రూపాయల కేటాయించి దళితవాడల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. ఈ దేశంలో ఎస్సీలకు సెంట్ భూమి లేకుండా చేసింది బ్రాహ్మణ ఆధిపత్యమే అన్నారు. ఈ దేశంలో దళితులు వెనుక పడటానికి ప్రధాన కారణం మనువాదమేనన్నారు. దళితులంతా ఐక్యమై మనువాదులపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ మాట్లాడారు. మనుషులంతా సమానమేనని ఎటువంటి వివక్ష లేకుండా సోదర భావంతో మెలగాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారం చేపట్టాక మనస్మృతిని తిరిగి అమలు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. వర్గీకరణ పేరుతో దళితుల మధ్య వైశ్యమ్యాలు సృష్టించి పబ్బం గడుపుకునేందుకు కుట్రలు పన్నుతుందని విమర్శించారు. దళితులంతా ఐక్యమై మతోన్మాద బిజెపిని గ్రామాల్లోకి రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. లాల్ నీల్ జెండాలు ఏకం కావాలని, కమ్యూనిస్టులు, అంబేద్కరిస్టులు ఏకమైతే మతోన్మాద ఆగడాలు చెల్లవని తెలిపారు. రాబోయే రోజుల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినూత్నమైన పోరాటాలు నిర్వహించి




సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా కృషి చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా కుల వివక్ష పై పోరాటాలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అనంతరం 25 మందితో పాలేరు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పగిడి కత్తుల నాగేశ్వరరావు కొమ్ము శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లాల ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్,ఐద్వా రాష్ట్ర నాయకురాలు మాచర్ల భారతి, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ, బండి పద్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, వ్యకాస నాయకులు నంద్ర ప్రసాద్,బోట్ల సాగర్, చిరంజీవి, దాసరి మహేందర్,రాము వెంకట్రావు, ఆరెంపుల ఉపేందర్, స్టాలిన్, భాస్కర్, గోపి, జానకి రాములు, నవీన్ తదితరులు పాల్గొన్నారు



ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు 5

## సింగరేణి డైరెక్టర్‌గా బాధ్యతలు
# చేపట్టిన ఎల్‌వి సూర్యనారాయణ





**కొత్తగూడెం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ గా పనిచేస్తూ ఇటీవల సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) గా నియమితులైన ఎల్.వి.సూర్యనారాయణ ఆదివారం సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్(ఆపరేషన్స్) ఛాంబర్ లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, డైరెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో
# గంజాయి పట్టివేత

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో రెండు బ్యాగులు అనుమానస్పదంగా కనిపించగా వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాగుల్లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకున్నారు. మధిర రైల్వే స్టేషన్ లో గంజాయి పట్టుకున్నట్లు మధిర ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జే రామ్మూర్తి తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి జి నాగేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మధిర రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఉదయం భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలును మధిర రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు బ్యాగులు అనుమానస్పదంగా కనిపించగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు బ్యాగులను ఓపెన్ చేసి చూడగా అందులో ఎండు గంజాయిను గుర్తించారు. మధిర ప్రొబేషన్ ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి మాట్లాడుతూ.. కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో రెండు బ్యాగుల్లో అక్రమంగా తరలిస్తున్న మధిర ఎక్సైజ్ పరిధిలో నాటు సారా మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా డిపార్ట్‌మెంట్ వరకు తెలియజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరములు గోప్యంగా ఉంచబడునని తెలిపారు. పట్టుబడిన గంజాయిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ జనార్ధన్ రెడ్డి, సిబ్బంది ఎస్‌డీ రజాలి , ఎస్కే రియాజ్ , ఎస్కే ముస్తఫా, బీ నాగరాజు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి





**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 23:** తల్లాడ గ్రామంలో కొత్తగూడెం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టారాగమై దయానంద్. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు రెండు కళ్ళు సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి, జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలియజేసి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తల్లాడ గ్రామం మరియు తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిన్నపాక శివాలయ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి





**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 23:** తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సోమలింగేశ్వర స్వామి వారి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి.డాక్టర్ మట్టా దయానంద్ దయానంద్, మరియు విజయకుమార్ పాత పినపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శీను ఎమ్మెల్యేను శాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పిన్నపాక గ్రామ పెద్దలు, భక్త బృందం తదితరులు పాల్గొనడం జరిగింది

# ఖమ్మంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలు

- మార్చి 1న నాల్గవ మహాసభలు
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు




**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 23 :** మార్చి 1న ఖమ్మం నగరం అల్లిపురం కొత్తగూడెంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయు లు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం సత్తుపల్లి లో నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల తో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే సంక్షేమ బోర్డుకు బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో 110 రూపాయలు కట్టి నమోదు చేసుకున్న ధనము నుండి 1000 కోట్ల రూపాయలను కాలేశ్వరం ప్రాజెక్టులకు తరలించారన్నారు. వాటిని మరలా సంక్షేమ బోర్డులో జమ చేయమని ఏఐటీయూసీ ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన గత ప్రభుత్వ పెద్దలు పెడ చెవిన పెట్టారన్నారు. 1996వ సంవత్సరంలో అప్పటి ఏఐటీయూసీ నాయకులు కేంద్ర హెూం శాఖ మంత్రి ఇంద్రజిత్త గుప్తా, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చతురానన్ మిశ్రా, పార్లమెంటు సభ్యులు గురుదాస్ దాస్ గుప్తల పోరాట ఫలితంగా భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. 1996లో పశ్చిమబెంగాల్, త్రిపుర , కేరళ, తమిళనాడు, రాష్ట్రాలలో అమల్లోకి రాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2009లో సంక్షేమ బోర్డు ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కార్మికుల సంక్షేమం కొరకు ఆ బోర్డు పనిచేస్తుందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 18 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు అందులో సభ్యులుగా చేరారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనునిత్యం పోరాటాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే మార్చి 1వ తేదీన ఖమ్మం నగరంలోని కొత్తగూడెం గ్రామంలో జరిగే తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగవ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు. జయప్రదం చేయవలసిందిగా భవన నిర్మాణ కార్మికులను ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ , జిల్లా నాయకుడు తడికమల్ల యోబు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

- విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 23 :** తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్




**ఖమ్మం నవభూమి ఫిబ్రవరి 23:** దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలు మార్చి 10 నుంచి 12 వరకు –వేములవాడలో జరగనున్నాయని వాటిని జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్కుమార్ కోరారు. ఈ సమావేశాల్లో దళిత హక్కులపై చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో దళిత హక్కుల పోరాట సమితి సమావేశం జిల్లా కన్వీనర్ వెంగళ ఆనందరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో –మారుపాక అనిల్కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటి వరకు బడ్జెట్లో దళితులకు కేటాయిస్తున్న అంకెల్లో మార్పులు వస్తున్నాయి కాని అమలుకు మాత్రం నోచుకోవడం లేదన్నారు. దళితులకు కేటాయించిన బడ్జెట్లో సగం కూడా ఖర్చు చేయడం లేదని సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంకెలు పెంచితే దళితులకు ఉపయోగం జరగదని కేటాయించిన నిధులు ఖర్చు చేస్తేనే ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలిపారు. ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి దళితులకు కేటాయించిన నిధులను ఖర్చు చేయాలన్నారు. చెవేళ్ల డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల కక్ష పూరిత వైఖరితో వ్యవహరిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులకు రక్షణ లేదని అనిల్ కుమార్ ఆరోపించారు. ఈ సమావేశంలో డిహెచ్పిఎస్ – నాయకులు యోబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ



**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 23:** తల్లాడ మండల గ్రామస్తులు షేక్ సైజులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం ఉదయం మరణించారు .ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ తాతభాస్కర రావు డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి , తల్లాడ మండల కార్యదర్శి రామలింగేశ్వర రావు , మరియు గ్రామ గ్రామ సిపిఎం పార్టీ నాయకులు కొమ్మినేని ఆదినారాయణ , ఆ దూరి పెద్ద వెంకటి ,కంచి పోగు ముత్తయ్య, ఆదూరి యాకోబు, ఆరూరి కృష్ణ, వడ్డే రమేష్ బాబు ,బస్వాపురం సీనియర్ నాయకులు సూరంపల్లి గోపాల్ రావు, మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కృత్రిమ కాళ్లకు కొలతలు



**భద్రాచలం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం, రోటరీ ట్రస్ట్ ఖమ్మం మరియూ రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అదేవిధంగా స్పాన్సర్ ఏకం యు ఎస్ ఏ. వారి ఆధ్వర్యంలో, ప్రమాదవశాత్తు ఒక కాలు లేక రెండు కాళ్లు కోల్పోయినటువంటి లబ్ధిదారులకు ఉచితముగా ఆర్టిఫిషియల్ ఇవ్వటానికి సంబంధిత కొలతలు తీసుకోవడం జరిగినది. ముఖ్య అతిధులుగా పసుమర్తి రంగారావు, సుధాకర్ పదివేల భూషణ్ రావు, ఖమ్మం క్లబ్ నుంచి వచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 90 మంది లబ్ధిదారులు హాజరయ్యారు. వారి వద్ద నుండి నిపుణులు సంబంధిత కోల్పోయిన కాలు కొలతలు స్వీకరించడం జరిగింది. వారికి ఆర్టిఫిషియల్ లిమ్స్ ఈ మార్చ్ నెలాఖరులోపు ఇస్తామని ఈ పత్రిక ప్రకటన ద్వారా లబ్ధిదారులకు ప్రజలకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి పాస్ట్ ప్రెసిడెన్స్ వీరయ్య. రాంబాబు. రఫీ. జక్కం వేణుగోపాల్ రావు, ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ శ్రీమతి నలిని, ప్రస్తుత అధ్యక్షులు బాలాజీ రావు, సెక్రటరీ విద్యాసాగర్ ప్రెసెంట్ నామిని అజీమ్ ప్రోగ్రాం చైర్మన్ ఫాస్ట్ ప్రెసెంట్ రఫీ, ప్రెసిడెంట్ నామిని అజీమ్, పాస్ట్ సెక్రెటరీ శేషు కుమార్, అదేవిధంగా సభ్యులు చలపతి, రామకృష్ణారెడ్డి, కొత్తా రామకృష్ణ, కోదుమూరు రామకృష్ణ, ప్రసాద్, జకరయ్య, విక్టోరియా వరలక్ష్మి ,హరి ప్రసన్నకుమార్, తదితరులు హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: తహశిల్దార్



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 23 :** ప్రజావాణిలో ఇచ్చే దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా లని తాసిల్దార్ మన్నె ఉషా శారద తెలిపారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యలతో ఈ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసువచ్చునని తెలిపారు.అన్ని శాఖల అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటారని తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# కవులకు కవితా భూషణ

## కవితా విభూషణ సహస్ర కవితా స్ఫూర్తి అవార్డుల ప్రధానం



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 23 :** సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, యుద్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజిహెచ్‌ఎస్ ఆశ్రమ పాఠశాల సందర్శన

### ■ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణమ్మ

**భద్రాచలం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న మేధాశక్తిని, నైపుణ్యాలను వెలికి తీసి వారి భవిష్యత్తును ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల నిర్వహణ ప్రతిభావంతులను గుర్తించడానికి కృషి చేస్తున్నామని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. ఆదివారం నాడు భద్రాచలంలోని ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. పరీక్షలు రాయడానికి వచ్చే బాలికలకు సూచనలు ఇస్తూ ఎటువంటి భయాందోళనలు మనసులో పెట్టుకోకుండా మీలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రతిభను వెలికి తీసి నిర్భయంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు పదో తరగతి తర్వాత మీరు రాసే కాంపిటేటివ్ పరీక్షలు, జేఈఈ, నీట్, ఎంసెట్ పోటీ పరీక్షలు రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థినిలకు ఉపాధ్యాయులు కానీ ఇంజ్యులేటర్స్ గాని ఎవరు సహాయ సహకారాలు అందించవద్దని, పిల్లలు వారి ప్రతిభ ద్వారానే సొంతంగా పరీక్షలు రాసేలా చూడాలని, గ్రూప్స్ పరీక్షలు ఏ విధంగా పగడ్బందీగా నిర్వహిస్తారో ఆ విధంగా చాలా జాగ్రత్తగా నిర్వహించేటట్లు చూడాలని పరీక్షా కేంద్రం స్కాడ్ మరియు స్పెషలాఫీసర్ ఏ టి డి ఓ చంద్రమోహన్ కు ఆదేశించారు. అనంతరం పరీక్ష హాల్లో విద్యార్థినిలకు కల్పించిన వసతి సౌకర్యాల గురించి హెచ్ ఎం ను అడిగి తెలుసుకున్నారు.



పరీక్షలు జరుగు సమయంలో గురుకులం ఆర్సిఓ నాగార్జున రావు సందర్శించి ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి వెళ్లకూడదని, పరీక్ష హాలులో సెల్ ఫోన్లు గాని మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవి ఉండకూడదని, ఇంజ్యులేటర్లు ఎవరు పిల్లలకు సందేహాలు వస్తే వివరణ ఇవ్వకూడదని అన్నారు. వేరే పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధించిన ఉపాధ్యాయులు ఎవరు పరీక్షా హాల్లోకి రాకుండా సంబంధిత స్కాడ్ చూడాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థినిలు పరీక్షలు బాగా రాసి మంచి ర్యాంకులు సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుభద్ర మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడి నర్సయ్య చేస్తున్న వ్యాఖ్యలు సరికాదు

### ♦ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ నేతలు

**ఇల్లెందు ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:**–సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య చేస్తున్న వ్యాఖ్యలు సరికాదని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుమ్మడి నరసయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఎన్టీఆర్, వైయస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య అపాయింట్మెంట్ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యేగా ఉన్న గుమ్మడి నరసయ్య అప్పాయింట్మెంట్ విషయంలో నిబంధనలు పాటించకుండా వెళ్లారని, అందుకే సీఎం రేవంత్ రెడ్డిని కలవలేకపోయారన్నారు. 25 సంవత్సరాలు ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య నియోజకవర్గంలో చేసిందేమి లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గం సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ తీసుకోని వెళ్తే బాగుండేదని పేర్కొన్నారు. 4.30 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కోరం హయాంలో మూసివేసిన 21 ఇంక్లైన్ గనిని అప్పటి మంత్రి తుమ్మల సహకారంతో మరల తెరిపించిన విషయం మరచిపోవద్దని సూచించారు. అదేవిదంగా గుమ్మడి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్న



సమయంలో 2 సార్లు ఇల్లందుకు బస్ డిపో వస్తే ఒకసారి మహబూబాబాద్, మరోసారి మణుగూరు వెళ్లిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గుమ్మడి నర్సయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇల్లందు ఏరియాలో 10వేలకు పైగా సింగరేణి కార్మికులు ఉండే వారని, ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యే సమయానికి 1200లకు కార్మికులు తగ్గారని తెలిపారు. ఎమ్మెల్యేగా గుమ్మడి నర్సయ్య నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన దాఖాలాలు లేవని, ఎమ్మెల్యేగా కోరం కనకయ్య రూ. కోట్ల నిధులతో ఎంతో అభివృద్ధి చేసిన విషయం మరచిపోవద్దని కోరారు. నిబంధనల ప్రకారం సియం అపాయింట్మెంట్ తీసుకొని ప్రజా సమస్యలు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బోళ్ల సూర్యం, ఐఎన్టియుసి నాయకులు పడిదల నవీన్, ఇమామ్, సీనియర్ నాయకులు తాటి బిక్షం, గందె సదానందం, జాఫర్, సుదర్శన్ కోరి, ప్రసన్న కుమార్, స్వరూప, కమల తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ శతాధిక కవిసమ్మేళనం

## పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం పిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో డాక్టర్ పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ ఎటపాక వారి సౌజన్యంతో ఘనంగా 144వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు సమావేశం అనంతరం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల నుండి రెండు వందల మంది కవులు, కవయిత్రులు పాల్గొని, కవితాగానం చేసారు. ఈ కార్యక్రమంలో కత్తిమండ ప్రతాప్, కొల్లి రమావతి, చిట్టే లలిత, తాల్లూరి పంచాక్షరయ్య, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్, గోళ్ళ భూపతి రావు, గాదె మాధవరెడ్డి, పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్ పర్సన్ శ్రీమతి వరలక్ష్మి, జకరయ్య, పద్మావతి, మూర్తి, నాగలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు...

# కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి భక్తులు తరలి రావాలి



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 23:**తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన వాకుళా మాత కళ్యాణ మండపం (స్టేడియం) మార్చి 7న జరగనున్న ప్రారంభోత్స వానికి భక్తులు వేలాదిగా తరలి రావాలని నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరరావు కోరారు.ఆదివారం ఆయన దేవస్థానం అధికారులు,భక్తులతో కలిసి స్టేడియం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక కళ్యాణోత్సవాలకు భద్రాచలంలో మిథిలా స్టేడియం వలె జమలాపురంలో కూడా ఒక మంచి కళ్యాణమండపం నిర్మించాలని ఉద్దేశంతో మండపం నిర్మించినట్లు తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా ఈ మండప నిర్మాణానికి సంబంధించిన పనులు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. దాదాపుగా అన్ని పనులు పూర్తి అయినట్లు తెలిపారు.ఖమ్మం,కృష్ణా రెండు జిల్లాలలో కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావాలని ఇప్పటికే వాల్ పోస్టర్స్,కరపత్రములు,ఆహ్వాన పత్రికలు అదేవిధంగా మైక్ తో ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నాలుగో తేదీ నుండి శిఖర ప్రతిష్టకు సంబంధించి ప్రత్యేక పూజలు,హోమములు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరాంకి మంత్రి పదవి ఇవ్వాలి

## టిజిఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మూలానాగిరెడ్డి



**బూర్గంపాడు ఫిబ్రవరి 23 నవభూమి:** తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరామ్ ని మంత్రివర్గంలోకి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను టీజేఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మూల నాగిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కోదండరాం ఎనలేని కృషి చేశారని ఆయన అన్నారు. తెలంగాణలో అనేక ఉద్యమాలు, అనేక పోరాటాల చేసిన వ్యక్తి మహనీయుడు కోదండరాం అని ఆయన అన్నారు

# ప్రజలకిచ్చిన హామీల అమల్లో పాలకులు వివక్షత వీడాలి




**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 23:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన అన్ని హామీలను అమలు చేయడంలో వివక్షత పూరితంగా వ్యవహరించడం సరైన విధానం కాదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి.నాగయ్య డిమాండ్ చేశారు. గార్ల మంగపతిరావు భవనంలో ఆదివారం గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం లో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి వేచి చూస్తున్న రాష్ట్ర ప్రజలకు ఈసారి కూడా బడ్జెట్ కేటాయింపు లో కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని ఘాటుగా విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయిస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఎనిమిది ఎంపిలను గెలిపించిన ప్రజలు, రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించక పోవడం వెనుక ఉన్న మతలబును రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలని కోరారు.పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీకి ఓట్లు క్రాస్ చేసి ఎనిమిది ఎంపి సీట్లు గెలవడానికి కారణమైన బిఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ వామపక్షాలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.బిఆర్ ఎస్ పార్టీ బిజెపి విషయంలో స్పష్టమైన వైఖరి వెల్లడించని యెడల అ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై క్షేత్ర స్దాయి నుండే వ్యతిరేకత ప్రారంభమైదని, హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధం కానున్నారని నాగయ్య హెచ్చరించారు.కేంద్రం లో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి, రాష్ట్రంలో మొదటి సారిగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి,ఇమ్మడి గోవింద్, మల్లెల నాగమణి,కందునూరి ఈశ్వర్ లింగం,బొబ్బా ఉపేందర్,టి.రమా,సిహెచ్ మౌనిక,భాగం లోకేశ్వరావు,కై బాబు,చింత బాబు,కె.రామకృష్ణ,ఎస్ కె.మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకే

# టాలెంట్ టెస్ట్‌లు దోహద పడతాయి

■ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య



**ఇల్లెందు ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** సాహితి జూనియర్ కాలేజ్ వేదికగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇల్లందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని, పదవ తరగతి పరీక్షలు జీవితంలో మొదటి మెట్టు లాంటిదని, దీన్ని బలంగా వేస్తేనే మిగిలిన మెట్లు కూడా సులువుగా ఎక్కవచ్చని వారన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో





సాహితి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాంబాబు, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్ సాయి, ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ వింగ్ అఖిల, అపర్ణ, వివిధ పాఠశాలల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కోడ్ ముగిసిన వెంటనే సంక్షేమ పథకాల పరుగులు

■ ఆర్థిక ఇబ్బందులు వున్నా ఇచ్చిన మాట కోసం

■ నిలబడి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

■ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్

**జూలురుపాడు,ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):**–ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెరగనుందని వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రకటించారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఇందిరమ్మ రాజ్యం నిలబడి పథకాలు కొనసాగిస్తుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రతి పక్ష పార్టీలు బి ఆర్ ఎస్, బి జె పి ల కల్ల బొల్లి మాటలు నమ్మవద్దని హితవు పలికారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ సదుపాయం, వంటింటి గ్యాస్ రాయితీ,54 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన



ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.దేశానికే ఆదర్శంగా నిలిచిన కుల గణన తో పాటు ముప్పై ఏళ్లుగా నలుగుతున్న యస్సీ వర్గీకరణ సమస్య పరిష్కరించిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తో కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి, మంగి లాల్, దుద్దుకూరు మధు,వేల్పుల,అల్లాడి నరసింహారావు,పొన్నేకంటి సతీష్,లాలు,లచ్చు, శాంతిలాల్,నవీన్ రాథోడ్,రామిశెట్టి నాగేశ్వర రావు, ఆనగంటి లక్ష్మి,ప్రియాంక తది తరులు పాల్గొన్నారు.

## రమేష్ సేవలు చిరస్మరణీయం



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 23:** పార్టీ పురోభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల నిరంతరం పోరాటాలు సాగిస్తూ ఆకాల మరణం పొందిన ముంగి రమేష్ సేవలు చిరస్మరణీయమని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ అన్నారు. గార్ల మండలం మద్ది వంచలో ఆదివారం రమేష్ తొమ్మిదవ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రమేష్ అలుపెరుగని పోరాటాలు సాగించారన్నారు. రమేష్ పోరాటాల స్ఫూర్తితో పాలక విధానాలపై ఉద్యమించాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, మేకపోతుల వెంకన్న, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, పుల్లయ్య, బిక్షం, సర్వర్ మియా, శ్రీనివాస్, గౌస్ పాషా, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల






**పాల్వంచ ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, అభినందనలు తెలిపారు. పాత పాల్వంచ రిటైర్డ్ ఎన్ ఎం డీసీ ఉద్యోగి గంగుల చంద్రశేఖర్ మనుమరాలు, గంగుల త్రిదేవ్ కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకల్లో కొత్వాల తోపాటు సతీమణి విమల దేవి దంపతులు పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి నిమ్మల మల్లిఖార్జున్ కుమారుడు ధనుష్ పాత పాల్వంచ నివాసి పగిళ్ల వెంకటేశ్వర్లు (లేటు) కుమార్తె వెంకట మహేశ్వరి ల వివాహ వేడుకల్లో పాల్గొని, వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, ఏ డి ఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):**-సంత్ సేవాలాల్ జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఆయన రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి

## ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు

■ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్







**పాల్వంచ ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసి, భవిష్యత్తులో కాంపిటేటివ్ పరీక్షలు రాయడానికి ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు గిరిజన పిల్లల జీవితానికి తొలిమెట్టు అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం పాల్వంచ లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న ప్రతిభా ప్రోత్సాహ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పిల్లలు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు చేస్తూ పదవ తరగతి పూర్తి అయిన తర్వాత పై చదువులు చదవడానికి ఎన్నో రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ రాయవలసి ఉంటుందని, ఆ పరీక్షలు సులభంగా రాయడానికి ఈ ప్రతిభా ప్రోత్సాహ పరీక్షలు ఎంతో దోహదపడతాయన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు, స్పెషలాఫీసర్లు పిల్లలు వారె సొంతంగా వారి మేధాశక్తిని పదును పెట్టి పరీక్షలు రాసేలా చూడాలని, ఎవరు మరేవ్వరికి సహకారం అందించవద్దన్నారు. గ్రూప్ పరీక్షలు ఎంత పగటి బందీగా నిర్వహిస్తామో, ఆదే విధంగా ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలు నిర్వహించాలని, స్క్వాడ్, స్పెషలాఫీసర్ ఏ టి డి ఓ అశోక్ కు ఆదేశించారు. ఈ పరీక్షలు రాయడం వలన విద్యార్థిని విద్యార్థులకు జేఈ, నీట్, ఎంసెట్ ఇతర కాంపిటేటివ్ ఎంట్రెన్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని, భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు తమ తెలివితేటలను రంగరించుకొని పరీక్షలు బాగా రాసి, మంచి మెరిట్ తెచ్చుకోవాలని, మెరిట్ తెచ్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు పై చదువులకు తప్పనిసరిగా ఐటిడిఏ ద్వారా సహకారం అందిస్తామ న్నారు. అనంతరం పిల్లల స్టడీ అవర్స్, క్లాసును పరిశీలించి పిల్లలు వెనుకబడ్డ సబ్జెక్టులలో ఎవరు ఉన్నారో వారిని గుర్తించి వారు బాగా చదివేలా సంబంధిత సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారు చదివే విధివిధానాలను హెచ్ఎం పరిశీలించి సబ్జెక్ట్ టీచర్లు స్టడీ అవర్స్ సక్రమంగా జరిగేలా సూచనలు సలహాలు ఇచ్చి పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఇంజనీరింగ్ మైనర్ రిపేర్ పనులను పరిశీలించి టాయిలెట్, బాత్రూములు, మైనర్ రిపేర్లు పనులు నాణ్యతగా ఉండేలా చేయించుకోవాలని హెచ్ఎంకు సూచించారు. ప్రతిభ ప్రోత్సాహ పరీక్షలకు 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గాను 48 మంది హాజరయ్యారని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బద్రు, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీతానగర్ కాలనీలో ఘనంగా విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

■ పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల





**పాల్వంచ ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీ పంచాయతీ సీతానగర్ కాలనీలో ఆదివారం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలు ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగాయి. చివరోజు ఆదివారం ప్రతిష్టాంగ హొమము, నిత్య పూజ, రత్నన్యాసం, యంత్ర విగ్రహప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల విగ్రహప్రతిష్ట పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. వందలాది మంది మహిళలు, భక్తులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమాల్లో విగ్రహప్రతిష్ట ఉత్సవ కమిటీ సభ్యులు నామేపల్లి వెంకటేశ్వరరావు, మాలోత్ కృష్ణ, సిరికొండ రవి, కెలోత్ ప్రేమ్ కుమార్, బిమానపల్లి జయమ్మ, గుగులోత్ శంకర్, చల్లు వెంకన్న, మహేష్, రౌతు రామారావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఏడిఈ వెంకటేశ్వరరావు, గంధం నర్సింహారావు, శ్రీకాంత్, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, బండి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబవుతున్న శైవ క్షేత్రాలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 23 :** మండల పరిధిలో ఉన్న శైవక్షేత్రాలు (శివాలయాలు) మహా శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రంగురంగు విద్యుపాలతో, ఆలయాలకు రంగులు,సున్నాలు వేసి శివరాత్రికి ముస్తాబు చేశారు.మండల పరిధిలోని బనిగండ్లపాడు వేంచేసి ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారిఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయాన్ని రంగురంగు విద్యుత్ దిపాలతో అలంక రణ చేశారు.ఈ సందర్భంగా ఆలయస్థల, నిర్మాణదాత ఐలూరి అంకిరెడ్డి విజయ లక్ష్మి మాట్లాడుతూ మహాశివరాత్రికి వచ్చే భక్తులకుఅసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని కమిటీ వారికి పలు సూచనలు చేశారు.ఆలయ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,పెద్దమళ్ళ మోహన్ రావు,మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా అంటు తీర్చుకునే భక్తులకు ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద,కట్లేరు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.అదే విధంగా వెంకటాపురం గ్రామంలోని శివాలయం, జమలాపురంలోని సదాశివుని ఆలయ ము,ఎర్రుపాలెంలోని శివాలయంలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సున్నాలు రంగులు వేసి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నారు.

## జర్నలిస్ట్ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే రాందాస్



**జూలురుపాడు,ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):**–మండల కేంద్రంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన జర్నలిస్ట్ కమిటీ బాధ్యులను వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలో ఒక శుభ కార్యానికి విచ్చేసిన సందర్భంలో కమిటీ ఏర్పాటు గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం ప్రత్యేకంగా జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షులు ఉరిమెళ్ల పూర్ణ చందర్ రావు,మోదుగు ప్రభాకర్,బండ్ల వెంకట్,షేక్ సిద్దిక్, సౌడం వెంకటేశ్వర్లు,సంఘం నాగరాజు లను శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల వృత్తి చాలా గొప్పదని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారం చూపుటకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.వృత్తి బాధ్యతలలో తీరిక లేకుండా ఉన్న వారి జీవితాలలో అనేక సమస్యల తో కొట్టుమిట్టాడుతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం వుంటుందన్నారు.త్వరలోనే జర్నలిస్ట్లకు తీపి కబురు చెబుతామని అన్నారు.మీకు ఏ సమస్య వున్నా నేను అందుబాటులో వుంటానని హామీ ఇచ్చారు.

## మృతి చెందిన డిఎల్ఆర్ కార్మికుల కుటుంబానికి ఆర్థిక చేయూత



**కొత్తగూడెం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:**–ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆర్ సి హెచ్ పి లోని సింగరేణి కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు ఎప్పుడు ముందు ఉంటారని చెప్పడంలో ఏలాంటి సందేహం లేదని మానవత్వానికి నిలువుటద్దం మా ఉద్యోగులని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సి హెచ్ పి, హెచ్ ఓ డి కరిముల్లా అన్నారు. ఆర్ సి హెచ్ పి లో యాడ్ క్లీనింగ్ డిఎల్ఆర్ కార్మికుడిగా విధులు నిర్వహించిన సీతంపేట బంజరకు చెందిన బానోత్ వీరు ఇటీవల మృతి చెందాడు వారి కుటుంబానికి తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉండాలని భావించి ఆర్ సి హెచ్ పి లో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు తమ వంతుగా నగదును వారి కుటుంబానికి అందించాలని ఉద్దేశంతో 30 వేల రూపాయల నగదును స్వచ్ఛందంగా పోగుచేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ ఈగ క్రాంతి, అంతోటి నాగేశ్వరరావు, సోలా నాగేశ్వరరావు, శంకర్ బాబు, కాంటాక్ట్ కార్మికులు మోతిలాల్, రమేష్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు

## నాంపల్లి వెళ్లే రోడ్డు రిపేర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిది:**–మెహదీపట్నం నుంచి నాంపల్లి వెళ్లే రోడ్డు రిపేర్ తో అద్వాన స్థితికి చేరుకుంది కేబుల్ పనుల రిపేర్ చాలా జరుగుతుంది మెహీ దిపట్నం నుంచి నాంపల్లి వెళ్లాలంటే పాదచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాళ్ళు మార్లు అధికారుల ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ద్విచక్ర వాహనదారులు తెలిపారు కాంట్రాక్టర్ రోడ్డును పనులకోసం తవ్వి తర్వాత మధ్యలో వదిలేసి ఎటుచూసిన కంకర తేలి మనకు దర్శనమిస్తుంది పాదా చారులు ఇబ్బందులు పడుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆటో వాళ్ళు అదే రోడ్ గుంట వెళ్తూ నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంటూనే ఈ రోడ్డు రిపేరు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారుల స్పందించి కాంట్రాక్టర్ పిలిచి తొవ్విన పనులను పూర్తి చేయడానికి ఆదేశాలు జారీ.

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం డే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము లు నిర్వహించారు. మరియు అన్నప్రా శనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు. ఈనెల 25న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలిసిన యున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) ఆవరణములో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయములో మహాశివరాత్రిని పురస్కరించుకొని, త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం, ఆలయ వక్షోత్సవం ఈనెల 25 నుండి 27 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈనెల 26న ఉదయం అభిషేకం, అష్టోత్తర పూజ, మహాన్యాస, పారాయణం సాయంత్రం నాలుగు గంటలకు మూలమంత్ర విశ్వేశ్వరునికి, ప్రీతిగా రుద్రహోమం, మృత్యుంజయహోమం, 7 గంటలకు శ్రీ స్వామివారి అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణమండపమునకు తీసుకొని వచ్చి రాత్రి 11:30 నిమిషాలకు శ్రీ స్వామి వారి కళ్యాణం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో అభిషేకములో పాల్గొనేవారు ముందుగానే తగిన రుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు.









# అభిమాన పాత్రునికి ఆత్మీయ సత్కారం

■ **తహశీల్దార్ కోట రవి కుమార్‌కు అభినందనలు**



**జూలురుపాడు,ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):**–ఇటీవల భారత దేశ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ రెవెన్యూ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న తహసీల్దార్ ల సంఘం జిల్లా అధ్యక్షులు,ఇల్లందు మండల తహసీల్దార్ కోట రవి కుమార్ ను మండల కేంద్రంలో ఆయన అభిమానులు,శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించి అభినందించారు.రవి కుమార్ గతంలో దశాబ్ద కాలం క్రితం మండల రెవెన్యూ అధికారిగా జూలురుపాడు లో సేవల అందించారు. ఆ సమయంలో ఎంతో క్లిష్టతరమైన పాపకొల్లు గ్రామంలో గల భూ సమస్యలను కొంత వరకు పరిష్కరించి చాల మంది రైతులకు సహాయం అందించారు.అదే సమయంలో పడమట నర్సాపురం దగ్గర పవర్ గ్రిడ్ ఏర్పాటుకు భూ సేకరణలో విశేష కృషి చేశారు.దళిత గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో ముందున్నారు.ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించి మంచి అధికారిగా గుర్తింపు పొంది అభిమాన పాత్రుడయ్యారు.మండల కేంద్రంలో ఆదివారం ఆయన ఒక శుభ కార్యానికి హాజరైన కార్య క్రమంలో ఆయన మిత్రులు,అభిమానులు, శ్రేయోభిలాషులు కలిశారు.అప్పటికప్పుడు ఆయనను శాలువాతో పూల మాలలు సన్మానించి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంలో ఆయన సేవలను యాది చేసుకున్నారు.భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అందుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు మంచి ఆరోగ్యంతో ఉండాలని కాంక్షించారు.ఈ కార్య క్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు వేల్పుల నరసింహారావు, పాత్రి కేయులు మోదుగు ప్రభాకర్, షేక్ సిద్దిక్, సంఘం నాగ రాజు,మోదుగు ఆదమ్, గుగులోత్ హరి, ప్రియాంక రాంబాబు,ఆనగంటి లక్ష్మి మంద కిషోర్,దేవందర్ కొమ్మినేని నాగేశ్వర రావు తది తరులు పాల్గొన్నారు.

# సువర్ణ యంత్ర విగ్రహ ధ్వజ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :**–స్వర్ణ పోచమ్మ ఎల్లమ్మ మల్లన్న దేవాలయ ప్రారంభోత్సవం 23 ఫిబ్రవరి ఉదయం 7 గంటల 55 నిమిషాలకు ఘనంగా నిర్వహించినారు ఆలయ చైర్మన్ కప్పెర కృష్ణారావు వైస్ చైర్మన్ సుందరగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సరూర్నగర్ చెరుకు తోట కాలనీలో పోచమ్మ బస్తి వద్ద నిర్మించబడుతున్న ఈ ఆలయం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు త్రిమూర్తుల దేవతలను విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించినారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చేసి దేవతలను దర్శనం చేసుకుని దేవతలకు పండ్లుపలహారాలు ప్రసాదాలు హారతులు ఇచ్చి ప్రజలకు అందించారు



# క్రీడల్లో గెలుపోవటములు సహజం: కాంగ్రెస్ నాయకులు ఆసిఫ్



**కొత్తగూడెం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ప్రగతి మైదానం గ్రౌండ్లో అమ్మ మ్యూజిక్ ఛానల్ వారు ఆర్గనైజ్ చేసిన క్రికెట్ టోర్నమెంట్ తుది దశకు చేరుకుంది ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో కొత్తగూడెం కి చెందిన ప్రగతి 11 %జం% సాయి సూపర్ 11 పాల్వంచ జట్లు తలపడగా పాల్వంచ సాయి సూపర్ 11 జట్టు విజయం సాధించింది క్రీడల్లో గెలుపోటములు సహజమని విజేతలకు ట్రోఫీ అందజేస్తూన్న కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ అన్నారు.

# పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో ప్రారంభమైన సభ్యత్వాల నమోదు



**పాల్వంచ ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** స్థానిక ప్రెస్ క్లబ్ లో 2025 – 27 సంవత్సరానికి సంబందించిన సభ్యత్వాల నమోదు కార్యక్రమం ఆదివారం ప్రారంభ మైంది. తోలుత సభత్వ దరఖాస్తులను స్వీకరించిన ప్రెస్ క్లబ్ కమిటీ, అనంతరం వాటిని పరిశీలించిన తరువాత సభ్యత్వ నమోదు ప్రక్రియ ను ప్రారంభించారు. తోలుత ప్రెస్ క్లబ్ సభ్యత్వాన్ని సీనియర్ పాత్రికేయులకు అందచేశారు. మొత్తం 41 మంది పాత్రికేయు లుండగా, ఇందులో 22 మంది ఎలక్ట్రానిక్ మీడియా, 19 మంది ప్రింట్ మీడియా పాత్రికేయులున్నారు. ఆదివారం కొంతమంది సభ్యులు సభ్యత్వం తీసుకోగా, అందుబాటులో లేని పాత్రికేయులకు సోమవారం సభ్యత్వం ఇవ్వనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండలరావు తెలిపారు. మరి కొంతమంది పాత్రికేయు లకు సభ్యత్వాలు ఇవ్వాల్సింది ఉందని, త్వరలోనే వారికి కూడ ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు అందచేస్తామన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాత్రికేయులు ఎండి జైనుల్లా బుద్దీన్, చంద్ర నరసింహారావు, అబ్బురామ్, లెనిన్, వీరభద్రం, వెంకట నారాయణ, రజాక్, సందీప్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు టి రామకృష్ణ, వై శ్రీనివాసరావు, పవన్, జగదీష్, వి, శ్రీనివాస్, ఉప్పల్, ఏ రమేష్, అక్బర్ తదితరులు ఉన్నారు.

# జెవివి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాప్రా,ఫిబ్రవరి23,(నవభూమి న్యూస్):** జన విజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజిగిరి మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వైద శిబిరానికి విశేష స్పందన లభించిందని జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం చక్రిపురంలోని చక్రి విద్యానికేతన్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 114వ బిపి, షుగర్ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు సుమారుగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. బార్డ్ ఫ్లూ, ఎండాకాలం వస్తునందున ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండడం, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ, నాయకులు వెంకట్ రమణ, శేషు, శ్రావణి కుమార్, శివ శంకర్ రెడ్డి, సోమయ్య చారి, శివప్రసాద్, మధు, మురళీమోహన్, ప్రభాకర్ మెడికల్ క్యాంప్ ఆర్గనైజర్ కర్ణాకర్ రెడ్డి, డాక్టర్లు విద్యాసాగర్, జయరాజ్, దేవిక తదితరులు పాల్గొన్నారు.

# జూలురుపాడు మండల జర్నలిస్ట్ కమిటీ ఏర్పాటు

■ అధ్యక్షులుగా పూర్ణ,ఉపాధ్యక్షులు ప్రభాకర్





**జూలురుపాడు,ఫిబ్రవరి 23 (నవభూమి ప్రతినిధి):**–మండలంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ ప్రతినిధులు ఆదివారం మండల కేంద్రంలో సమావేశమై కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సాక్షి పూర్ణచందర్,ఉపాధ్యక్షులు గా ఆంధ్ర ప్రభ మోదుగు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బండ్ల వెంకట్, సహయ కార్యదర్శిగా సూర్య సిద్దిక్ కోశాధికారిగా వెలుగు ప్రదినిధి సౌదం వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా సంఘం నాగరాజు, గౌరవ సలహా దారులు గా సీనియర్ రిపోర్టర్ బాపట్ల మురళి, గుండా సత్య నారాయణ,బుడెన్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉరిమెళ్ళ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా అక్రిడేశన్, ఇళ్ళ స్థలాలు,విద్యాలయాలలో రాయితీలు, ఆరోగ్య కార్డులు తదితర సమస్యలు గురించి తెలిపారు.మండలంలో పాత్రికేయులను సంఘటిత పరచి ఐక్య కార్యాచరణ ద్వారా ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు.పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో పాత్రికేయులు తంబర్ల పుల్లా రావు, రత్నా కుమార్,మోదుగు ఆదమ్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ముగింపు

■ వేడుకలకు హాజరైన డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ




**కొత్తగూడెం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:**–సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు రెండు రోజుల నుండి నిర్వహిచిన కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ విచ్చేశారు. ముందుగా వందేమాతరం గేయం ఆలపించి ఈ ముగింపు వేడుకల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ రావు మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత రెండు రోజులుగా నిర్వహించిన పోటీలలో 9 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 284 మంది అథ్లెట్లు (పురుషులు, మహిళలు) పాల్గొన్న ఈ అథ్లెటిక్ పోటీలలో అథ్లెటర్లు అందరయూ అచంచలమైన సంకల్పం మరియు నిజమైన క్రీడాస్ఫూర్తితో అద్భుతమైన ప్రదర్శనలు ప్రదర్శించారు అని తెలిపారు. ఈ అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలలో జరిగిన మొత్తం 38 విభాగాలలో మొత్తం 21 బంగారు పతకాలు (పురుషులు), 17 బంగారు పతకాలు (మహిళలు) గెలిచారని 38 రజత పతకాలు మరియు 38 కాంస్య పతకాలు గెలిచారని వీటిలో, సింగరేణి సంస్థ జట్టు సగర్వంగా 5 బంగారు, 10 రజత మరియు 3 కాంస్య పతకాలను అందించాయి, ఇది మా పట్టుదలకు మరియు శ్రేష్ఠతకు నిదర్శనం అని తెలుపుతూ మరికసారి పతకాలు గెలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ఠ అతిథులుగా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి ) సీనియర్ జనరల్ సెక్రటరీ ఎస్.నరసింహ రెడ్డి, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి రాజీవ్ కుమార్, శ్రీమతి ఎల్.వి.మాలతి సూర్య నారాయణ, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ లు , వెల్ఫేర్ , ఈఎం, సివిల్, మెడికల్, ఫారెస్ట్ శాఖల సిబ్బంధి, 9 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్నేహితుడి యాదిలో ఇష్టబంతి





**కొత్తగూడెం ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** కన్నవాళ్లు చనిపోతేనే భారంగా బావించి వారి దశదినకర్మలకు వంతులు వేసుకొని పంచుకునే ప్రభుద్దులున్న ఈ రోజుల్లో తన మిత్రుడు చనిపోతే అతని ఆత్మ శాంతించాలని పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ మార్కెట్ సెంటర్లో నిర్వహించి తన స్నేహితుడిపై తన ప్రేమను మాటల్లోకాకుండా చేతల్లో చేసి చూపించాడు. మిత్రుడు, వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలో నివసించే చింతమల్ల రవి పుష్పరాజ్ 54 (సింగ్) గత కొన్ని రోజులక్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అదే ప్రాంతానికి చెందిన మృతుడి మిత్రుడు మాజీ సింగరేణి కార్మికుడు గుండు మల్లేష్ తాను క్యాన్సర్ తో బాధపడుతున్న సమయంలో తనకు సేవ చేసిన విశ్వాసాన్ని మరిచిపోకుండా తన చిన్ననాటి మిత్రుడి జ్ఞాపకం ఉంచుకొని బాధ్యతగా తన మిత్రుడి కోసం ఏదైన చేయాలని పది మంది పేదలకు పట్టడన్నం పెట్టాలని తన స్నేహితుడి పేరుమీద అన్నాదాన కార్యక్రమాన్ని నిర్వహించాడు. ఇతను చేసిన పనిని అభినందించి రుద్రంపూర్ మాజీ ఎంపీటిపీ పరమేష్ ఆధ్వర్యంలో మల్లేష్ సన్మానించారు. స్నేహం అంటే ఇదేరా అనే విధంగా బాధ్యతతో కేవలం ఏ బంధం లేకపోయినా బాధ్యతతో దూరమైన మిత్రుడికోసం చేసిన పనితో ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలుకొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కోరి అరె నాగభూషణం, ఉమర్, గుండు రాజేష్, బొమ్మకంటి మధుకర్, రాజు, రాజేష్, వీరస్వామి, జాఫర్, నెమళ్ళ వినయ్, బిఆర్ఎస్ నాయుకులు బాచిరెడ్డి, వివిధ పార్టీల నాయకులం ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గొల్లపుడి వారి ఇంట కళ్యాణ వైభోగమే!

## ■ వేడుక కడు కమనీయం - అత్యంత రమణీయం

**మంగళగిరి ఫిబ్రవరి 23 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం, ఖమ్మం, హైదరాబాద్ లో ఉన్న కృష్ణవేణి – త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ – రాధారాణి ల కుమారుడు వీర వేంకట రాకేష్ వివాహం గుంటూరు జిల్లా తాడేపల్లి వాస్తవ్యులు రావూరి రమేష్ బాబు – శ్రీదేవి ల కుమార్తె లక్ష్మీ ప్రణీత తో ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా మంగళగిరి సి.కె. కన్వెన్షన్ లో అత్యంత వైభవంగా జరిగింది. అనేక మంది విద్యా సంస్థల అధినేతలు, రాజకీయ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, సిపిఎం, ఇతర అన్ని పార్టీల నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, హైదరాబాద్ శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, ఇల్లెందు సాహితి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంసీ నాగిరెడ్డి, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కృష్ణవేణి – త్రివేణి విద్యా సంస్థల యాజమాన్య భాగస్వాములు మాచవరపు కోటేశ్వరరావు, వీరేందర్, వెంకటేశ్వరరావు, మురళి తదితరులు అందరూ దగ్గర ఉండి ఆహ్వానితులకు ఏ విధమైన లోటు పాట్లు లేకుండా దగ్గర ఉండి చూసుకున్నారు.













